క్లుప్తంగా

'చర్చనీయాంశంగా సర్పంచ్ వీడియో'

తాండూర్: ఆదివాసీ బిడ్డగా ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను, ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికై పనిచేస్తున్నా, తనకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని తాండూర్ మండలానికి చెందిన ఓ గిరిజన మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వ్యక్తం చేసిన ఆవేదన ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీకి చెందిన చింతపురి దుర్గుబాయి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. గ్రామపంచాయతీ ప్రథమ పౌరురాలినైన తనకు, గ్రామ పెద్దలు కొందరు కనీస గౌరవం ఇవ్వడం లేదని, ఈగ కంటే హీనంగా చూస్తున్నారని పేర్కొన్నారు. తనతో నామమాత్రంగానైనా చెప్పకుండానే, గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసి తనను అవమానించారని పేర్కొన్నారు. పథకానికి ఎంపిక కాని లబ్ధిదారులు తనను నిలదీస్తుంటే, ఏమి చెప్పాలో తెలియడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుతం ఆమె వీడియో వైరల్‌గా మారి చర్చనీయాంశంగా మారింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శ్రీరాంపూర్: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నస్పూర్‌లోని 33 కేవీ సబ్ స్టేషన్ వద్ద మరమ్మతు పనులు చేయడం వల్ల ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

'నాయకుల అరెస్టులు అన్యాయం'

పాతమంచిర్యాల: ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులకు సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలను పాలకులకు కలువనీయకపోవడం అప్రజాస్వామికం అని సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవి సత్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శి జైపాల్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ.. పాలకుల పర్యటనల సందర్భంగా నాయకులను అరెస్టులు చేసి నిర్బంధించడం అన్యాయమన్నారు. నాయకులను అరెస్టు చేయకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

బీజేపీని బలోపేతం చేసేందుకు కృషిచేయాలి

కాసిపేట: గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని ప్రవాస్ యోజన విస్తారక్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. ప్రవాస్ యోజనలో భాగంగా సోమవారం మండలంలోని బూత్ కమిటీ, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, మండల కమిటీల పరిశీలన చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా, కలిసి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సూరం సంపత్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి దేవునూరి సంతోష్, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు బాకీ నరేష్, బుక్యా అరవింద్, రెడ్డి బాలరాజు, దోమల రాంచందర్, నాయకులు పోలవేణి పోశం, పెద్దపల్లి శంకర్ తదితరులున్నారు.

మహాత్మా సమస్యలు వినుమా..

మంచిర్యాలటౌన్/చెన్నూర్: రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలను కుదించే అశాస్త్రీయమైన జీవో 142ను వెంటనే రద్దు చేయించేలా చూడాలని కోరుతూ ఆ శాఖ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు సోమవారం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో జనాబా ప్రాతిపదికనా, కొత్త పోస్టులను మంజూరు చేస్తే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో చెన్నూర్‌లో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్, నాయకులు సత్తయ్య, బాపు, హర్షిత, రమేశ్, భాగ్యలక్ష్మి, జిల్లా కేంద్రంలో జిల్లా జేఏసీ ప్రతినిధులు శ్రీనివాస్, నాందేవ్, నాగభూషణం, రమేశ్, రాఘవయ్య, వరప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం



మంచిర్యాల టౌన్: టీపీసీసీ ఎన్నికల మేనిఫెస్టో అమలు కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా ఆయనను ఎన్నికల స్ట్రాటజీ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఘనంగా సన్మానించారు.



జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో...



బెల్లంపల్లిరూరల్: నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



కోటపల్లిలో పూలమాల వేస్తున్న అజ్గర్



భీమిని: జగ్గయ్యపేటలో...



కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో...



చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



మంచిర్యాలఅర్బన్: నివాళులర్పిస్తున్న డీఈవో



వేమనపల్లి ఎంపీడీఓ ఆఫీస్‌లో...

ఘనంగా గాంధీ జయంతి

- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



బెల్లంపల్లి: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత

సాక్షి నెట్‌వర్క్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శాంతిని ఆయుధంగా చేసుకుని జాతిని ఏకం చేసిన మహాత్ముడు గాంధీ అని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన చూపిన అహింసా, శాంతి మార్గాల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. తహసీల్దార్, మున్సిపల్, పోలీసు, వ్యవసాయ, ఎక్సైజ్, తదితర ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లోనూ మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భీమారం మండలం ఇప్పలబొగుడ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు గాంధీ వేషధారణలో ఆకట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో డీపీఓ వెంకటేశ్వర్‌రావు, వేంపల్లిలోని జిల్లా రవాణా శాఖా కార్యాలయంలో డీటీఓ ఎల్.కిష్టయ్య, హాజీపూర్‌లో ఎంపీపీ స్వర్ణలత, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ అబ్దుల్‌హై, ఎంపీఓ శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో యాదయ్య, జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, సెక్టోరల్ అధికారిచౌదరి పాల్గొన్నారు. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, ఆర్డీవో కె.సురేష్ పాల్గొన్నారు. లక్సెట్టిపేటలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, తహసీల్దార్ రాఘవేంద్రరావు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ రాజన్న, పట్టణాధ్యక్షులు పాదం శ్రీనివాస్, కమిషనర్ రాజశేఖర్ పాల్గొన్నారు. భీమారంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చెర్కు సరోత్తంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్‌గిల్డా, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజా రమేష్ పాల్గొన్నారు. మందమర్రిలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ నూకల రమేష్, చెన్నూర్‌రూరల్ మండలంలో ఎంపీపీ బాపు, జెడ్పీటీసీ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సమ్మిరెడ్డి, కోటపల్లిలో జెడ్పీ కో ఆప్షన్ అజ్గర్, ఎంపీవో అక్తర్, జూనియర్ అసిస్టెంట్ రాజు, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు. రామకృష్ణాపూర్‌లో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, కమిషనర్ వెంకటనారాయణ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, డాక్టర్ రాజరమేష్, కాసిపేటలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ విక్రంరావు, ఎంపీడీవో ఎంఏ అలీం, కో ఆప్షన్ సభ్యుడు సిరాజ్‌ఖాన్, జైపూర్‌లో ఎంపీపీ గోదారి రమాదేవి, జెడ్పీటీసీ మేడి సునిత, డాక్టర్ రాజా రమేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు. దండేపల్లి, నెన్నెల, భీమిని, బెల్లంపల్లి, జన్నారం, తాండూర్, వేమనపల్లి మండలాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో...



మందమర్రిరూరల్: మున్సిపల్ కార్యాలయంలో...



జన్నారం: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మహాత్ముడికి వినతి



కాసిపేటలో వినతిపత్రం సమర్పిస్తూ...

లక్సెట్టిపేట/దండేపల్లి/కాసిపేట/జన్నారం: సమస్యలు పరిష్కారం అయ్యేల చూడు మహాత్మా.. అంటూ, దండేపల్లి, కాసిపేట, లక్సెట్టిపేట, జన్నారం మండలాల్లో అంగన్‌వాడీలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి, వినూత్నంగా నిరసన తెలిపారు. జన్నారంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.



దండేపల్లి: గాంధీ విగ్రహానికి వినతి



దండేపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు



పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న నాయకులు



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్



లక్సెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో...



భీమారం అంగన్‌వాడీ కేంద్రంలో...



నెన్నెల: గన్‌పూర్‌లో...



హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయంలో...

వన్యప్రాణుల వారోత్సవాలు ప్రారంభం



ర్యాలీ తీస్తున్న అటవీ అధికారులు, విద్యార్థులు

జన్నారం: జన్నారం అటవీ డివిజన్‌లో సోమవారం వన్యప్రాణ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ క్రమంలో డివిజన్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు కలిసి వన్యప్రాణులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గేట్ నంబర్ 1 వద్ద డిప్యూటీ కన్జర్వేటర్ సిరిపురం మాధవరావు మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. వన్యప్రాణులను స్వేచ్ఛగా జీవించనిద్దామన్నారు. జీవ వైవిధ్యంలో వన్యప్రాణులు కూడా ఒక భాగమని పేర్కొన్నారు. అడవిలో వాటిని స్వేచ్ఛగా బతుకనిద్దామని పేర్కొన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ కృషి చేస్తుందని, అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి హఫీజోద్దీన్, డీఆర్వోలు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



శుభ్రం చేస్తున్న అధికారులు

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ స్పెషల్ క్యాంపెన్ 3.0కార్యక్రమంలో భాగంగా అధికారులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెస్ మేనేజ్‌మెంట్, ఆఫీస్ సుందరీకరణ కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సివిల్ డీజీఎం శ్రీనివాసులు, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, పర్యావరణ అధికారి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ బీసీ జాగృతి ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న రమేశ్

పాతమంచిర్యాల: తెలంగాణ బీసీ జాగృతి 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ జాగృతి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డీ కాలనీ, బెల్లంపల్లి చౌరస్తాలలో మహాత్మాజ్యోతిభాపూలే, సావిత్రిభాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తెలంగాణ బీసీ జాగృతి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి రమేశ్, తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సదానందం, పట్టణ అధ్యక్షుడు వైద్య భాస్కర్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి రవి, కోశాధికారి రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు


దండేపల్లి/లక్సెట్టిపేట/మంచిర్యాలటౌన్: గ్రామాలాభివృద్ధే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మంచిర్యాల, లక్సెట్టిపేట, దండేపల్లిలో సోమవారం ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. దండేపల్లి మండలంలోని గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జైతుగూడలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు ప్రారంభించారు. గోదావరి రోడ్‌లో ఎలక్ట్రీషియన్ ప్లంబర్స్ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గంపలపల్లి గ్రామానికి వెళ్లాల్సిన దారిలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు ప్రారంభించారు. చెల్లంపేట గ్రామ శివారు చిన్నయ్య గుట్టకు వెళ్లేందుకు ఉన్న రహదారికి మధ్యలో మత్తడి వాగుపై నూతనంగా మంజూరైన ఎంఆర్ఆర్ నిధులు రూ.60లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేశారు. చెల్లంపేట నుంచి చిన్నయ్య గుట్ట గుడికి వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేకపోవడంతో ఎమ్మెల్యే దివాకర్‌రావు ట్రాక్టర్‌పై కూర్చొని కొంత దూరం వెళ్లి, అక్కడి నుంచి కాలినడకన వెళ్లి నూతనంగా వాగుపై మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో వార్డు కౌన్సిలర్ చైతన్య రెడ్డి, హైటెక్‌సిటీ అధ్యక్షుడు హన్మంతరావు, పురెల్ల పోచమల్లు, సత్యపాల్ రెడ్డి, తిరుపతి పాల్గొనగా, లక్సెట్టిపేటలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌పై గస్తీ.. సమస్యలపై కుస్తీ



కాసిపేట: ఆరోగ్యంపై అవగాహనతో పాటు శాఖపరంగా ప్రజలకు దగ్గర కావడమే లక్ష్యంగా మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు ఉదయం సైకిల్‌పై 20నుంచి 25కిలోమీటర్లు గ్రామాల్లో తిరుగుతూ యువతకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామంలో లోటుపాట్లు గమనించి అవగాహన కల్పిస్తున్నారు. చొప్పరిపల్లి, లంబాడితండా, సోమగూడెం, పెద్దనపల్లి న్యూ కాలనీలో సోమవారం సైకిల్‌పై పర్యటించారు. సోమగూడెంలో జరిగిన దొంగతనానికి సంభంధించి అందుబాటులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. గ్రామంలో కలిసిన యువకులకు, చిన్నారులకు భవిష్యత్‌పై సూచనలు, సలహాలు చేశారు.

బెల్లంపల్లి టూటౌన్ ఎస్సైగా రమేశ్



బెల్లంపల్లి: బెల్లంపల్లి టూటౌన్ ఎస్సైగా డి.రమేశ్ నియామకమయ్యారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న రవికుమార్‌ను భూపాలపల్లికి బదిలీ చేయగా, అతడి స్థానంలో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న రమేశ్‌ను టూటౌన్‌కు బదిలీపై పంపారు. ఈ మేరకు సోమవారం కొత్త ఎస్సై విధుల్లో చేరారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

4న 'చలో సంక్షేమ భవన్'

కోటపల్లి/దండేపల్లి: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదలలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, దండేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు తులసీపతి, మల్లేశం, కోటపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లావణ్య, తిరుపతి వేరువేరు ప్రకటనల్లో ఆరోపించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని ఈ నెల 4న చలో సంక్షేమ భవన్ నిర్వహిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల, గిరిజన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'అవినీతి బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి'

జన్నారం: రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ లక్షల, కోట్ల రూపాయలు నిధులు కేటాయించినా, ఈ బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో సోమవారం బీజేపీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మోదీ పథకాల ద్వారా రోజురోజుకూ బీజేపీకి మద్దతు పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అవినీతి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని ఏకలవ్య ఆవాసంలోని విద్యార్థులకు సోమవారం వ్యక్తిత్వ వికాస శిక్షకులు బద్రి గోపికృష్ణ వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు.

గ్రంథావిష్కరణ

మంచిర్యాలఅర్బన్: స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఐవీ సుబ్బాయమ్మ రచించిన శ్రీమద్రామాయణం-బాలకొండ గ్రంథాన్ని హైకోర్టు న్యాయవాది నారుమంచి అనంత కృష్ణ సోమవారం ఆవిష్కరించారు.

సంక్షిప్త వార్తలు

చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం

కోటపల్లి: మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన చిన్నారి బడిగే స్వప్న ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా యూనివర్సల్ గణేశ్ మండలి సభ్యులు నిరుపేద కుటుంబానికి తమవంతుగా రూ.10వేలు ఆర్థికసాయం చేశారు.

సన్మానం

జన్నారం: ప్రభుత్వం అందజేస్తున్న బీసీ బంధులో కులవృత్తిపై ఆధారపడి ఉన్న కుమ్మరులకు ప్రాధాన్యం ఇవ్వాలని కుమ్మరి సంఘం నాయకులు బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను కోరారు. సోమవారం ఆయన్ను కలిసిన కుమ్మరి కులస్తులు శాలువాతో సన్మానం చేశారు.

బడికి విరాళంగా నగదు అందజేత...

నెన్నెల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు రాంమడుగు అనసూయమ్మ-సుగుణకర్ రావు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సుధీర్ సోమవారం రూ.51వేలు విరాళంగా అందజేశారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి

దండేపల్లి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ గవర్నర్ అనుమాండ్ల రాజిరెడ్డి సూచించారు. దండేపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఊట్ల గిరిజన గ్రామంలో సోమవారం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసి, వైద్య శిబిరం నిర్వహించి, అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు.

నిరుపేదకు అంత్యక్రియలు

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రికి చెందిన భైరినేని బూదమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్ను మూసింది. మృతురాలు నిరుపేదకావడంతో దహన సంస్కారాలకు కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న తరుణంలో టీడీపీ నాయకురాలు షరీఫ ద్వారా సమాచారం తెలుసుకున్న టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ దహన సంస్కారాలు చేశారు. అంత్యక్రియలు జరిపించారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు

నస్పూర్: మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న 15మంది పారిశుద్ధ్య కార్మికుకు మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కమిషనర్ రమేశ్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

అవగాహన

బెల్లంపల్లి: సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడానికి విద్యార్థులు తప్పనిసరిగా కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకోవాలని గ్లోబల్ స్పార్క్ టెక్ పాల్యూషన్ కో ఫౌండర్ కొక్కుల ప్రవీణ్‌కుమార్ అన్నారు. బెల్లంపల్లి సంక్షేమ సీఓఈ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంపై ప్రాథమిక అవగాహన కల్పించారు.

మండల విస్తృత స్థాయి సమావేశం

భీమిని: మండలంలో సోమవారం మండల బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్టేట్‌ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి హాజరై మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త అహర్నిశలు పాటుపడాలన్నారు.

అంబేద్కర్‌కు వినతి

మందమర్రిరూరల్: జిల్లాలో విష జ్వరాలు ప్రబలి ప్రజలు అల్లాడుతున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా గోసను పట్టించుకోవడంలో విఫలమయ్యారని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. మందమర్రి మండల కేంద్రంలోని సింగరేణి హైస్కూల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.

వాసవిక్లబ్ పూర్వ గవర్నర్లకు సత్కారం

మంచిర్యాలటౌన్: వాసవిక్లబ్ పూర్వ గవర్నర్లుగా పనిచేసిన వారిని సోమవారం వాసవిక్లబ్ మంచిర్యాల సభ్యులు జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఇందులో హరీష్‌బాబు, రాజేశ్, శ్రీనివాస్, చంద్రశేఖర్లు ఉన్నారు.